# శిశువు నీడ

రచన :
శ్రీ తమ్మిశెట్టి రామారావు

పెరట్లో పూసిన పరుమల్లెలమీద పున్నమి వెన్నెల విరబూస్తున్న వేళది. పిల్ల తుమ్మెరలు కిన్నెరలు మీటుతున్నాయి. కమ్మని పూలవాసనలు మనసుని మత్తెక్కిస్తున్నాయి. నల్లని ఆకాశం పెట్టుకున్న నుదుటి బొట్టులా తెల్లని చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. వాతావరణం ప్రశాంతంగా వుంది,

పంకజం మేడ వరండాలో ఒంటరిగా కూర్చుంది: ఆమెదృష్టి వీధివైపు వుంది. నిండుగా అలంకరించుకుని శేషగిరికోసం నిరీక్షిస్తోంది. మధ్య మధ్య స్వప్నగురించి ఆలోచిస్తోంది.

స్వప్న ఎంత అమాయకురాలు అనుకుంది.

* * *

శేషగిరి భార్య స్వప్న. లక్షాధికారిణి. మహిళామండలి అధ్యక్షురాలు. వూళ్లో ఆమెకి పలుకుబడి వుంది. ఆమె వయసు ముప్పైఅయిదేళ్ళు. అయినా కన్నెపిల్లలా అలంకరించుకుంటుంది. ఎదుటి ఆడది అందంగా అలంకరించుకుంటే ఆమె సహించలేదు. ఆమె మంచివక్తగా పేరు తెచ్చుకుంది.

మహిళామండలి వుపన్యాసాల్లో మహిళల హక్కుల గురించి మాట్లాడుతుంది. ఇంట్లో మొగుడిముందు పల్లెత్తు మాటకూడా అనదు. పొదుపుగురించి, దక్షతగురించి మాటలాడుతుంది. షాపింగుకి వెళ్ళిందంటే, ఆమెకి ఒంటిమీద స్పృహ వుండదు. దేశంలో వరకట్ననిషేధంగురించి మాట్లాడుతుంది. తనకి పుట్టినవాళ్ళు కొడుకులైతే కోడళ్ళు పెద్ద పెద్ద కట్నాలతో వద్దురని తహతహ పడుతుంది. దేశంలోని మానభంగాలగురించి మాట్లాడుతుంది. కాని తన భర్త డబ్బు చూపించి ఎందరిమానాలు దోచుకుంటున్నాడో పట్టించుకోదు. కుటుంబనియంత్రణగురించి మాట్లాడుతుంది. కాని తను మగపిల్లవాడిగురించి తపించి వరుసగా ఐదుగురు ఆడపిల్లల్ని కన్నది, ఆమె ఆస్తికి వారసుడు కావాలి మరి. చెట్టు నీడ, శిశువు నీడ ఒక్కటే. ఆమెకి మగశిశువు నీడకోసం ఎంతో తాపత్రయం,

* * *

స్వప్న తల్లి ఒక కోటీశ్వరుణ్ణి వల్లో వేసుకుని పాతిక లక్షల రూపాయల ఆస్తిని చేపట్టింది, గుండెజబ్బుతో చనిపోతూ అల్లుడికి, కూతురికి చెరోసగం ఆస్తి రాసిచ్చింది.

అప్పటినుంచీ శేషగిరి తోవకి స్వప్న అడ్డు రాలేదు. స్వప్న తోవకి శేషగిరి అడ్డురాలేదు.

భార్య మొక్కుబడికోసం పిల్లల్ని కంటున్నదే తప్ప, నిజమైన సుఖం అందీయడంలేదని శేషగిరి ఆవేదన. అందుకే బజారున పడ్డాడు. ఎందరి కొంగునో పట్టుకున్నాడు. ఆఖరికి పంకజం కొంగుకి ముడిపడిపోయాడు శేషగిరి.

పంకజం పెర్సనాలిటీ అటువంటిది.

ఆరోజు గుర్తుకొచ్చింది పంకజానికి.

* * *

తను అప్పటికి మహిళామండలి జాయింట్ సెక్రటరీగా వుంది. ఏదో మీటింగు వ్యవహారంగురించి, మంత్రిగారి రాకగురించి స్వప్నతో మాట్లాడాలని వచ్చింది. కాని ఆవిడ ఇంట్లో లేదు. పిల్లల్తో సినిమా కెళ్ళింది.

శేషగిరిమాత్రం ఇంట్లో వున్నాడు,

''రండి! రండి?'' అన్నాడు పంకజాన్ని చూసి.

''స్వప్నగారు లేనట్టున్నారు. మళ్ళీ వస్తాను'' అంది పంకజం.

''ఎందుకు లోనికి రండి. మీరొస్తే ఒక కవరు యివ్వమని చెప్పి వెళ్ళింది స్వప్న. రండి ఇస్తాను'' అంటూ గది లోనికి నడిచాడు శేషగిరి.

ఎన్నిసార్లు చూసినా తనివి తీరనిది ఆ ఇంటి అందం. గదిలోపలి అలంకారాలు చూస్తూనే లోనికి అడుగుపెట్టింది పంకజం,

వెంటనే తలుపులు మూశాడు శేషగిరి.

నివ్వెరపోయింది పంకజం. ఒళ్ళువెల్లా వణికిపోయింది కూడా.

''నీ భర్తవల్ల నీకు సుఖంలేదని నాకు తెలుసు. సాదా చీరల్లోనే ఇంత అందంగా వున్నావు. ఖరీదైన చీరల్లో ఎంతెంత అందంగా వుంటావో. నీకు కావలసిన నగలూ, చీరలూ కొంటాను. నామాట కాదనకు. రభస చేశావో కత్తితో పొడుచుకుని చస్తాను. నువ్వు ఇక్కడికి రావడం కొంతమంది చూసేవుంటారు. నువ్వే నన్ను హత్యచేశావని రుజువవుతుంది. తర్వాత నీకు ఉరిశిక్ష పడుతుంది; ఒప్పుకో'' అంటూ చెయ్యి పట్టుకొన్నాడు. పంకజం ఏమీ

అనలేకపోయింది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు శేషగిరి.

ఆ అక్రమసంబంధం మూడు పువ్వులూ, ఆరు కాయలూ కాస్తూ వచ్చింది.

* * *

పంకజం భర్త తాలూకాఫీసులో గుమాస్తాగా చేస్తున్నాడు.

"నువ్వా శేషగిరితో అంత పబ్లిగ్గా తిరుగుతుంటే నేను ఆఫీసులో తలెత్తుకు తిరగలేకపోతున్నాను" అన్నాడు భర్త వెంకట్రావు.

"మీకంత తలవంపులుగావుంటే, ఇంట్లోంచి వెళ్ళిపోతాను లెండి" అంది పంకజం.

ఆ తర్వాత భర్తను వదిలేసి వెళ్ళిపోయింది పంకజం.


* * *

పంకజాన్ని పక్కవూళ్లో ఇల్లు అద్దెకితీసి పెట్టాడు శేషగిరి, ఈవిషయం తెలిసినా స్వప్న పల్లెత్తుమాట అనలేకపోయింది పంకజాన్ని.

ఆతర్వాత పంకజంపేర బేంకు అక్కౌంటు వేశాడు శేషగిరి. మరి కొద్దిరోజులకే ఆమెపేర పెద్ద బిల్డింగు కట్టించాడు.

పంకజం ఆలోచిస్తోంది—

ఈనాడు తను ఆస్తి, అంతస్థులతో తులతూగడానికి కారకుడు శేషగిరి. శేషగిరి ధనికుడే కాదు, రసికుడు. రసికుడే కాదు, ఆరాధకుడు. అందుకే తన అందంమీద ప్రేమాభిషేకంతోపాటు కనకాభిషేకం కురిపించాడు. అధునాతనంగా పెద్దమేడ కట్టించాడు. అన్నిగదుల్ని ఫర్నిచర్‌తో అలంకరించాడు. తన నిలువెల్లా బంగారాన్ని పొదిగాడు. ఆవూళ్లో ఏ స్త్రీ కట్టలేని విలువైనచీరలు తన పుట్టినరోజుకల్లా తెచ్చి కట్టబెట్టాడు.


శరవణా
పిండిరుబ్బే యంత్రములు
(శరవణా గ్రైండర్స్)

* బేరింగులతో తయారుచేస్తున్నాము.
* ఒక సంవత్సరం గ్యారంటి.
* పెద్ద పట్టణములలో ఉచితంగా ఎల్లప్పుడూ సర్వీస్ చేసిస్తాము.

తయారించువారు :

శరవణా యింజినీరింగ్ ట్రేడర్స్
కోయంబత్తూరు - 641 002.

....: Stockists :....

| | |
|---|---|
| Neetha Trading Agencies, Bombay-14. | Phone : 440490 |
| V. G. Paneerdas & Co., Sion, Bombay-22. | Phone : 474789 |
| Tamilnadu Stores, Karolbaugh, New Delhi-5. | Phone : 567320 |
| Karthik Enterprises, Madras-28. | Phone : 71624 |

O. S. R.

ఆమోజా శాశ్వతమని ఇప్పటికి పది వసంతాలు చాటి చెపుతున్నాయి.

ఆ ప్రేమకి చిహ్నంగా ఒక శిశువు పుడితే?

* * *

ఆలోచిస్తోంది పంకజం. శేషగిరికి అందమైనభార్య వుండగా తననే ఎందుకు కోరుకుంటున్నాడు. తను క్షణం కనబడకపోతే మిథునపక్షిలా గిలగిలా గింజుకుంటున్నాడు. కాకితో కబురంపితే తక్షణం వచ్చి వాలుతున్నాడు. ఎందుకు?

ఆప్రశ్నలు ఆమె వేసుకుంటుందేగాని సమాధానాలు కోరుకోదు. వాటితో ఆమెకి పనిలేదు. శేషగిరి స్వప్నభర్తే కావచ్చు. కాని అతడు పంకజం స్వంతం. తను కాబట్టి అతని వూపుతాపులు భరించగల్గుతోంది. స్వప్న అవన్నీ భరించగలదా? అందుకే శేషగిరికి పంకజం సరైన జత అయింది.

* * *

ఆ నిశ్శబ్ద వాతావరణంమీద బాంబు విరుచుకుపడ్డట్టు బుల్లెట్ మోటారుసైకిలువచ్చి మేడముందు సడన్‌గా ఆగింది. పంకజం ఆలోచన్లు చెదిరిపోయాయి.

తేరుకుని పెదవులమీదికి చిరునవ్వు దెచ్చుకుని శేషగిరికి ఎదురెళ్ళింది. హుషారుగా వరండా మెట్లెక్కాడు శేషగిరి.

"ఇక మీరు రారేమో అనుకున్నాను" వగలుపోయింది.

"అది మన లైఫ్‌లో లేదు" కొంటెగా అన్నాడు.

"ఇది మీ లైఫ్‌లో లేకనేకదా?" అంది ముద్దొకటిస్తూ.

"వుంది. కాని ఇప్పుడు నాకివ్వదు" ఏదో మూడ్‌లో వుండి అన్నాడు.

"ఎవరి కిస్తుందేం?" కూపీలాగ జూసింది పంకజం.

"నాకంటే పై అంతస్థున్నవాడికి" కసిగా అన్నాడు శేషగిరి.

తను ఇన్నాళ్లూ వింటున్నది రైట్ అనుకుంది పంకజం. బ్యాంకి మేనేజర్‌తో స్వప్నకి అక్రమసంబంధం వున్న దట. అందుకే మగపిల్లవాణ్ణికూడా కన్నది.

"అసలే మీరు కోపంతో వచ్చినట్టున్నారు. గదిలోనికి ముందు రండి, వేడిపానీయం రెడీ చేస్తాను. మీమనసు చల్లబడుతుంది" అంటూ చెయ్యిపట్టుకుని లాలనగా తీసు కెళ్ళింది పంకజం.

మెత్తటి పరుపుమీద కూర్చున్నాడు శేషగిరి. పైన సీలింగ్‌ఫ్యాన్ తిరుగుతోంది. నరాలు పులకెత్తించే సువాసన వీస్తోంది. సిగరెట్టు ముట్టించుకున్నాడు శేషగిరి. రెండు దమ్ములు గట్టిగాలాగి అవతల పారేశాడు.

అపరమోహినిలా ట్రేలో అన్నీ అమర్చుకొచ్చింది పంకజం. పంకజం అందిచ్చిన పెగ్ వేసుకున్నాడతడు.

పెగ్‌మీద పెగ్ వేసుకోవడంతో నిషా కళ్ళ కెక్కింది శేషగిరికి. రతీదేవిలా కంటికి కనిపిస్తున్న పంకజాన్ని వాటేసుకోడానికి తాపత్రయ పడుతున్నాడతడు. వారించింది పంకజం.

"డియర్! నేనొకటి అడుగుతాను చెపుతారా" గోముగా అంది.

"అడుగు డియర్" అంటూ పంకజాన్ని గట్టిగా వాటేసుకున్నాడు శేషగిరి.

"మీఅక్కయ్యవిషయం తెలుసుండీ, ఇచ్చే ఆస్తికోసం ఆశపడి స్వప్నని పెళ్ళి చేసుకున్నారు కదూ!"

"ఆవిషయం నాకు తెలీదు" తప్పించాడు శేషగిరి.

"పోనీ స్వప్న అంటే ఇప్పుడు మీకిష్టంలేదా? పోనీ మీ బాబుమీదనో."

"వాడు నాకు పుట్టలేదు."

"మీకు పుట్టినవాడైతే అభిమానిస్తారా?"

మౌనం వహించాడు శేషగిరి.

"గిరీ: ఇన్నాళ్ళూ మీకు చెప్పలేదు, నాకు ఐదోనెల."

పక్కలో బాంబు పడ్డంత గాభరా పడిపోయాడు. "నిజంగానా?"

"మీమీద ఒట్టు" అతని వంకీలజుత్తుమీద చెయ్యి వేసింది.

అంతే: చాచి లెంపకాయ కొట్టాడు శేషగిరి. కళ్లు పచ్చబడ్డాయి పంకజానికి. సీలింగ్‌ఫ్యాన్ ఇంకా స్పీడుగా తిరుగుతున్నట్టనిపించింది. ఎలాగో తమాయించుకుంది పంకజం.

"వూళ్లో కొత్త లేడీడాక్టరు ప్రాక్టీసు పెట్టిందట, రేపే వెళ్ళి అబార్షన్ చేయించుకో."


"ఈ ఒక్కసారికి నాకోర్కె తీర్చగూడదా?"

"నిన్ను వుంచుకున్నది పిల్లలు కనడానిక్కాదు. పిల్లలంటే నాకసహ్యం. వాళ్ళు మన ఆనందానికి అడ్డుపడతారు. ఇంట్లో ఆనందం లేకనేకదా నిన్ను అందలమెక్కించాను. దేశంలో ఇప్పటికే ప్రజానీకం పెరిగిపోయారు. ఇంక నీలాంటివాళ్ళు ఎందుకు కనడం! ఇప్పటికే జనానికి తిన


ELLEN యెలెన్ ISI

మోటారు మరియు పంపులు

ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.



Totally Enclosed Monoblock
Manufacturers of :-
3 Phase Motors Pumps, Domastic Pumps Mono Blocks



Open Type Monoblock
For PARTICULARS
ELLEN INDUSTRIES
Peelamedu, Coimbatore - 641 004.
బ్రాంచి :
యెలెన్ ఇండస్ట్రీస్
7-3-177, ఘష్మండి, సికిందరాబాదు-3 (ఏ. పి.)

డానికి తిండీ, తాగడానికి నీళ్ళూ లేవు. అయినా విన్నువిడిచి ఒక్క రాత్రికూడా వుండలేనని నీకు తెలీదా ?"

వడివడిగా మెట్లుదిగి బుల్లెట్ స్టార్టు చేశాడు శేషగిరి కోపంగా.

* * *

ఆ రాత్రంతా నిద్రపోలేదు పంకజం. కన్నీరు మున్నీరుగా ఏడ్చింది. భీష్మ సినిమాలో గంగాదేవి తనకి శంతన మహారాజువల్ల కలిగిన ఏడుగురు సంతానాన్ని గంగపాలుచేసి వస్తుంది. భర్త అభ్యంతరం చెప్పినందుకు ఆఖరు బిడ్డను తీసుకువెళ్ళి పోయి అచ్చటా-ముచ్చటా తీర్చుకుంటూ పెంచుతుంది. ఆటువంటిభాగ్యం తనకుందా ?

తను శేషగిరికి విలాసవస్తువు మాత్రమేనా ? తనకే కోరిక లుండవా ? మాతృప్రేమ వుండదా ? 'అపుత్రస్య గతిర్నాస్తి' అని మొన్న వ్రతం చేయించుకునేటప్పుడు పురోహితులుగారు చెప్పారు.

ఇంతకీ తనభర్తకీ, శేషగిరికీ ఎంతతేడా ? తనభర్తకి పిల్లలంటే ఎంత ముద్దో. ముద్దుగా ఎవరైనా కనిపిస్తే బుజ్జగించి ఎత్తుకునేవారు. కాని అతనికి ఆయోగం లేదు.

* * *

శోభనం నాటిరాత్రి.

"ఎందుకు నన్ను పెళ్ళి చేసుకున్నారు ? ఆస్తిపాస్తులు లేకపోయినా అందం వుందని ఆశపడ్డాను. పండంటి మగపిల్లవాణ్ణి కనాలని సంబరపడ్డాను. నన్ను ఎందుకు మోసం చేశారు ? నాజీవితాన్ని ఎందుకు మోడుగా చిత్రించారు:" రోదిస్తూ అంది పంకజం.

"పంకజం నన్ను క్షమించు, నపుంసకుడనైనంత మాత్రాన నేను పెళ్ళి చేసుకోకూడదా ? నాకు ఆడదాని అండ అవసరం లేదనుకున్నావా ? సుఖపెట్టడానికి కాకపోయినా వండిపెట్టడానికైనా పెళ్లాం కావాలిగా" అన్నాడు భర్త వెంకట్రావు.

"మీకు వండిపెట్టడానికీ, చాకిరీ చేయించుకోడానికేనా పెళ్ళాం కావాలి. ఆడదానికి ఇంకేకోరికలూ వుండవా ?"

"వుంటాయి. అందుకే నీకోర్కెలకి అడ్డురాను. నీ కిష్టమైనట్టు నడుచుకో. అంతేగాని నన్ను రచ్చకీడ్చకు."

"ఇదేం న్యాయమండీ. నన్ను చాటుమాటుగా పరాయి వాళ్ళతో కోర్కెలు తీర్చుకోమంటారా ? మీకు సిగ్గులేదు, ఆత్మాభిమానం లేదూ."

"వున్నాయిగాని నీగురించి ఏమి చెయ్యడం? మరో మార్గం లేదు."

"ఎందుకు లేదూ. మీకు ఆ ఆలోచనేలేదు. విజయవాడలో సెక్స్ స్పెషలిస్టు లున్నారంట, రేపేవెళ్ళిరండి. ప్రయోజనం వుంటుందేమో."

వెంకట్రావు తనిఖీ చేయించుకునివచ్చాడు, ఆపరేషన్ చేయాలన్నారు. చేయించుకున్నాడు. మందులు వాడాలన్నారు. వాడిచూశాడు. కాని ప్రయోజనం కన్పించలేదు, భార్య ముందు తల దించుకోవలసి వచ్చింది.

పంకజం చదువుకున్నది. పత్రికల్లో కథలూ, సీరియల్సూ చదువుతుంది. ఇమెకి ఎన్నెన్నో కోర్కెలు. సినీమాలు చూస్తూంది. వుద్రేకపడుతుంది, భర్త ఆ ఉద్రేకాన్ని తుస్సుమనిపించేస్తాడు. విసుక్కొని తలగడలో తలపెట్టుకుని కన్నీరు కారుస్తుంది.

భర్త బుజ్జగించడానికి ప్రయత్నిస్తాడు. ఆమె విదిలించుకుంటుంది. మనసులోని బాధని వెళ్ళగ్రక్కుతుంది.

అతడుమాత్రం ఏం చేస్తాడు?

ఏదైనా వ్యాపకంలో పడితే మరచిపోవచ్చునని ప్రయత్నించింది పంకజం. ఆమెకి కుట్లు - అల్లికలూ వచ్చు. మహిళామండలిలో సభ్యురాలిగా చేరింది. తోటి మహిళలకి కుట్లూ-అల్లికలూ నేర్పింది. చురుగ్గా మహిళామండలి సమావేశాల్లో పాల్గొనేది. ఆమెకి జాయింటు సెక్రటరీ పదవి నిచ్చారు. ఆయినా సెక్రటరీతాలూకు బాధ్యతలు తనే మోసేది, మహిళామండలి అభ్యుదయానికి పాటుపడింది.

ఆవిధంగానయినా భార్య సంతృప్తి పడుతున్నందుకు వెంకట్రావు సంతోషించేవాడు, జీతంరాళ్ళు భార్యచేతిలోనే పోసేవాడు.

ఒక్కొక్కప్పుడు భార్య అలసిపోయి ఇంటికి వచ్చిన రోజు తనే స్టౌ వెలిగించి టీ చేసి ఇచ్చి చంటిపిల్లలా బుజ్జగించేవాడు. పిల్లలంటే అతని కెంత పిచ్చో.


* * *

సుమతి నర్సింగ్ హోం ముందు రిక్షా దిగింది పంకజం. ఆమె మనసు అల్లకల్లోలంగా వుంది. తను శేషగిరిచేతిలో కీలుబొమ్మ అయిపోయింది. అతడు ఆడమంటే ఆడాలి, పాడమంటే పాడాలి. తన బదుకొక యంత్రం.

హాస్పిటల్‌లో అడుగు పెట్టింది పంకజం. ఈరోజు పెద్దకేసే తగిలింది అనుకుంది డాక్టర్ సుమతి.


C.K.C

ELEPHANT BRAND




Carnataka Knitting Co,

TIRUPUR-638 602.

★

Sales Depot:

No. 4-6-213, PAN BAZAAR,

SECUNDERABAD- 500 003.

సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టి విషయం అడిగింది. చల్లకొచ్చి ముంత దాచడమెందుకని అంతా చెప్పింది పంకజం.

"ఇది ఎన్నో అబార్షన్?" అడిగింది డాక్టర్ సుమతి.

"ఐదోది" అని చెప్పింది పంకజం.

"ఎందువల్ల."

"గత్యంతరంలేక."

"భర్తలేడా?"

సమాధానం చెప్పలేదు పంకజం.

"పెళ్ళయిందా?"

"అయింది. కాని వదిలేశాను."

"ఎందుకని."

"అతనికి పురుషత్వం లేదు."

నీస్థితికి చింతిస్తున్నాను. భర్త నపుంసకుడని వదిలేశావా? నిన్ను చూస్తుంటే విలాసజీవితానికి అలవాటుపడ్డ దానిలా వున్నావు, డబ్బుకూడా సంపాదించినదానిలా వున్నావు. పుట్టే శిశువుని పోషించుకోలేకనా ఈ అఘాయిత్యం."

"కాదు డాక్టర్? అతని కిష్టంలేదు."

"నీ భర్తకా?"

"కాదు, శేషగిరికి."

"అర్థమైంది. డబ్బుకోసం ఇటువంటిపనులు చేయడం నాకిష్టంలేదు. పైగా నీకు ఐదోనెల. ప్రయత్నించినా ప్రాణాలకే ముప్పు రావచ్చు. అయినా పిల్లలులేనిలోటు ఎటువంటిదో నాకు తెలుసు. ఏజన్మలో పాపం చేసుకున్నానో, నాకు బిడ్డలు పుట్టేప్రాప్తం లేకపోయింది.

"మీరు దేవతలావున్నారు. నాకు మరోమార్గ మేదైనా చూపించండి. మీమేలు మర్చిపోను."

"నీ పేరేమిటన్నావు?"

"పంకజం."

"చూడు పంకజం. మరోలా అనుకోకు. నువ్వెందుకు జీవిస్తున్నావు."

"శేషగిరికోసం."

"అంతేకాని నీగురించి కాదన్నమాట. ఈ డబ్బు, ఈ అందం, ఈ బింకం ఎన్నాళ్ళుంటాయంటావు. పువ్వులోని మకరంధాన్ని పీల్చుకుని తుమ్మెద పువ్వుని వదిలేస్తుంది. అవసరం తీరినతర్వాత మగవాడూ అంతే, నీసంగతేచూడు. నీకు ఆస్తి వుంది. వారసులు లేరు. నీవు చనిపోయినా ఆ ఆస్తి తిరిగి శేషగిరికే చెందుతుంది. ఒకవేళ నీ ఆరోగ్యం చెడి నువ్వు మూలన పడతావు. నీవైపు కన్నెత్తిచూసేవారుండరు. నువ్వేమీ కట్టుకున్న భార్యవు కాదుకదా, నా అన్నవాళ్లు లేనిజీవితం ఎందుకు. ఈసారికి వుంచేసుకో."

"డాక్టర్ నాకు కనువిప్పు కలిగించారు. సాహసం కలిగించారు. ఇన్నాళ్ళూ ఈజీవితం శేషగిరికోసమే అనుకున్నాను. ఇప్పుడుమాత్రం కాదు. మీఫీజు వుంచండి."

"ప్రిస్క్రిప్షన్ రాయకుండా ఫీజు తీసుకునే అలవాటు లేదు. నాసహాయం నీకెప్పుడూ వుంటుంది. వెళ్ళిరా" అంది డాక్టర్ సుమతి.

ఆరాత్రే తనకి సంబంధించిన కాగితాల్ని, బట్టల్ని సూటుకేసులో పడేసుకుని బయలుదేరింది పంకజం.

ఇప్పు డామెకి కావలసింది పాము పడగలాంటి శేషగిరి నీడ కాదు. పాలవెల్లిలాంటి పాపాయి నీడ.

